## అసెంబ్లీ ఎదుట ఐరన్ మ్యాన్‌హోల్ గ్రిల్స్ చోరీ

ఖైరతాబాద్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): అడుగడుగునా నిఘా కెమెరాలతో కనురెప్ప వాలినా, ఇట్టే పసిగట్టే అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్కు ప్రాంతం వద్ద మూడు మ్యాన్‌హోళ్ల మూతలు చోరీకి గురయ్యాయి. ఈ సంఘటన పోలీసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆదివారం మధ్యాహ్నం డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌పై ఉండాల్సిన ఇనుముతో చేసిన మూతలు (గ్రిల్స్) లేకపోవడంతో గన్‌పార్కు సెక్యూరిటీ సిబ్బంది సైఫాబాద్ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం గన్‌పార్కు వద్ద సెక్యూరిటీగా పని చేస్తున్న సిబ్బంది అక్కడ ఉన్న మూడు మ్యాన్‌హోళ్లపై ఉండాల్సిన మూతలు లేకపోవడాన్ని గమనించి వెంటనే వారి సూపర్‌వైజర్‌కు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పరిశీలించి అవి చోరీకి గురైనట్లు నిర్ధారణకు వచ్చారు. సీసీ కెమెరాల సాయంతో చోరీ చేసిన వారి కోసం గాలిస్తున్నారు. కాగా జలమండలి అధికారులకు సైతం సమాచారం అందించామని తెలిపారు. కాగా మ్యాన్‌హోల్స్ మూతలు ఒక్కొక్కటి దాదాపు 30 కేజీల బరువు ఉంటుందని, దాని ఖరీదు 13 వేల రూపాయల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్కు రోడ్డుపై ఉన్న మ్యాన్‌హోల్స్ మూతలు దొంగిలించడంతో పోలీసులు సవాల్‌గా తీసుకున్నారు.

## ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు


రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేసిన నిర్మాణం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించి వైన్‌షాప్ నిర్వాహకులు ప్రభుత్వ స్థలంలో పర్మిట్ రూం నిర్మించారు. సమాచారం అందుకున్న రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబ ర్‌10లోని సుమారు రెండు వేల గజాల స్థలం ప్రభుత్వం, ప్రైవేటు వ్యక్తుల మధ్య వివాదంలో ఉంది. కాగా గత నెలలో కొంత మంది తాత్కాలిక షెడ్డు వేసి అందులో వైన్ షాప్ నెలకొల్పారు. విషయం తెలియడంతో షేక్‌పేట రెవెన్యూ అధికారులు స్పందించి కూల్చివేతలు నిర్వహించారు. అయితే అందులో మద్యం స్టాక్ ఉండటంతో వాటిని తొలగించేందుకు కొంత సమయం కావాలని ఎక్సైజ్ శాఖ కోరింది. స్థల యజమానులు అయిన దీప్తి ఎవెన్యూస్ డైరెక్టర్ దీపికారెడ్డి ఎన్ఓసి కూడా ఇచ్చినట్టు అధికారులు పేర్కొన్నారు. కానీ రెవెన్యూ అధికారులు మాత్రం ప్రభుత్వం స్థలంలో మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు వీలులేదని చెప్పా రు. ఈ క్రమంలో వివాదం కోర్టుకు వెళ్లగా న్యాయమూర్తి యథాతథస్థితి కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. కానీ వైన్‌షాప్ యజమానులు కోర్టు తీర్పును ఉల్లంఘించి షాప్ పక్కనే పర్మిట్ రూం కోసం నిర్మాణాలు చేపట్టారు. సమాచారం అందుకున్న రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఆ నిర్మాణాలను కూల్చివేశారు. వైన్‌షాప్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు.

## పెళ్లి పేరుతో లైంగికదాడి.. కేసు నమోదు

అమీర్‌పేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రేమిస్తున్నానంటూ వెంటపడి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికదాడికి పాల్పడ్డ యువకుడిపై ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కడపజిల్లా మైదుకూరుకు చెందిన చంద్రగుప్తా (30) ఎస్ఆర్‌నగర్‌లో సోదరుడు చాణక్యతో కలిసి ఆయుర్వేద మందుల దుకాణం నిర్వహిస్తున్నాడు. తన గ్రామానికి చెందిన యువతి(28)ని ప్రేమిస్తున్నానంటూ వెంటపడ్డాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, యువతిని, ఆమె తల్లిని నగరానికి రప్పించాడు. జగద్గిరిగుట్టలోని ఓ గది అద్దెకు తీసుకొని వారిని అక్కడ ఉంచాడు. తర్వాత మకాం అమీర్‌పేటకు మార్చాడు. గతేడాది డిసెంబర్ 8న యువతి తల్లి ఇంట్లోలేని సమయంలో ఇంటికి వచ్చిన చంద్రగుప్తా యువతిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. మరుసటి రోజు ఆస్పత్రికి తీసుకెళ్లి గర్భం రాకుండా ఉండే మాత్రలు బలవంతంగా ఇచ్చాడు. యువతి పెళ్లి చేసుకోమని ఎన్నిసార్లు కోరినా, కొంతకాలం ఆగాలని సూచించి, చివరికి ముఖం చాటేశాడు. ఈ విషయం తెలుసుకున్న చంద్రగుప్తా తల్లిదండ్రులు యువతిని, ఆమె తల్లిని బెదిరించడం మొదలుపెట్టారు. వేధింపులు పెరగడంతో బాధితురాలు శనివారం ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## 'మున్నూరు కాపు వసతిగృహంలో అవకతవకలు'


మాట్లాడుతున్న ఆకుల పాండురంగారావు

పంజాగుట్ట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కాచిగూడలోని మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహం నిధుల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని వసతి గృహం ట్రస్ట్ బోర్డు మేనేజింగ్ ట్రస్టీ ఆకుల పాండురంగారావు ఆరోపించారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1965లో మున్నూరు కాపు పేద విద్యార్థుల కోసం వసతి గృహాన్ని నిర్మించామని తెలిపారు. సేవా దృక్పథంతో నిర్మితమైన ఆ వసతి గృహంలో నేడు కొంతమంది ట్రస్టీల వలన విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. వసతి గృహానికి సంబంధం లేని బ్యాంక్ అకౌంట్ ద్వారా లావాదేవీలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో పెద్దఎత్తున నిధుల దుర్వినియోగం జరిగాయనే అనుమానం వ్యక్తం చేశారు. తాము కూడా ట్రస్టీలమే అయినా తమను సంప్రదించకుండానే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఆయన ఇష్టారాజ్యాంగ కొత్తగా ముగ్గురిని ట్రస్ట్ సభ్యులుగా తీసుకున్నారన్నారు. ఈ సమావేశంలో ట్రస్టీలు మంద సూర్యప్రకాశ్, నిమ్మశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## డెలివరీ బాయ్ అదృశ్యం


సహీద్‌ఖాన్

బాలానగర్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ఏజెన్సీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న యువకుడు అదృశ్యమయ్యాడు. బాలానగర్ రాజూకాలనీకి చెందిన శబ్బాం, కాసీ దంపతుల కుమారుడు సహీద్‌ఖాన్(20). ఈనెల 12న సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రైనా ఇంటికి రాలేదు. మరుసటి రోజు తల్లి ఫోన్ చేయగా ఎత్తి తర్వాత ఫోన్ చేస్తానని పెట్టేశాడు. అప్పటి నుంచి అతడి సెల్ స్విచ్ఛాఫ్ ఉంది. ఎక్కడ వెతికినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో తల్లి బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉంది. సహీద్‌ఖాన్‌ను ఎవరైనా గుర్తిస్తే ఫోన్ నం.9490617114కు సమాచారం ఇవ్వాలని సీఐ నవీన్‌కుమార్ సూచించారు.

## జాతీయ అథ్లెటిక్స్‌లో రాజేష్‌కు కాంస్యం



రాజేష్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో షేక్‌పేట్ క్రీడాకారుడు జి.రాజేష్ కాంస్య పతకంతో మెరిశాడు. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన ఈ పోటీల్లో రాజేష్ హెప్టాథ్లాన్‌లో 3,427 పాయింట్లు సాధించి, తృతీయ స్థానంలో నిలిచాడు. షేక్‌పేట్‌లోని సాంఘిక సంక్షేమ గురుకులాల అథ్లెటిక్స్ అకాడమీలో రాజేష్ శిక్షణ తీసుకుంటున్నాడు. రాజేష్‌ను కోచ్‌లు నాగపురి రమేష్, నాగరాజు తదితరులు అభినందించారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖ మెజీషియన్ సామల వేణు తదితరులు

## ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు

- ప్రముఖ మెజీషియన్ సామల వేణు

పంజాగుట్ట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారని ప్రముఖ మెజీషియన్ సామల వేణు అన్నారు. తెలంగాణ మున్నూరు కాపుల జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫోరం 2024 క్యాలెండర్‌ను, యూత్ ఫోర్స్ స్టిక్కర్లను ఆయన ఆవిష్కరించారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను భుజాన వేసుకొని మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, యూత్ ఫోర్స్ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ పటేల్, సీనియర్ జర్నలిస్టులు తులాయిల శ్రీనివాస్, సంఘం నాయకులు పగడాల అరుణ్‌కుమార్, జనార్దన్, శ్రీనివాస్, మున్నూరుకాపు (కాపు) విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు మేనేజింగ్ ట్రస్టీ ఆకుల వి.పాండురంగారావు, ట్రస్టీలు మందసూర్యప్రకాశ్, నిమ్మశంకర్, చంద్రశేఖర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బాలశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సరదాలను అటకెక్కిద్దాం

- ప్రణాళికాబద్ధంగా చదివితేనే విజయం
- క్లిష్టమైన సబ్జెక్టుల విషయంలో జాగ్రత్త
- పరీక్షల వేళ అప్రమత్తత అవసరం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మరో పది రోజుల్లో ఇంటర్, ఆ వెంటనే పదో తరగతి పరీక్షలు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఇప్పటి నుంచే కచ్చితమైన ప్రణాళికతో చదువుకోవాలని విద్యారంగ నిపుణులు సూచిస్తున్నారు. సరదాలను అటకెక్కించి విజయం కోసం పక్కాగా చదువుకోవాలంటున్నారు. ప్రణాళిక లేకపోతే ఆటైనా.. చదువైనా.. విజయం సాధించడం కష్టమంటున్నారు నిపుణులు.

**పదే కీలకం**

ఏ విద్యార్థికైనా తొలి లక్ష్యం పదో తరగతి. మొదటి బోర్డు ఎగ్జాం కావడంతో అందరి దృష్టి పదో తరగతి పైనే ఉంటుంది. పదో తరగతిలో ముందు వరుసలో ఉండే విద్యార్థి నిజ జీవితంలో దూసుకుపోతాడు. మొదటి విజయం ఎంత ప్రీతికరమైందో తెలుస్తుంది. ఇంటర్‌లోనూ విజయం సాధించాలని కలలు కంటారు. పదో తరగతి నుంచే స్ఫూర్తి పొందుతారు. కాబట్టి పదో తరగతిని ప్రత్యేకంగా చూడాలని అంటారు నిపుణులు.



ప్రణాళికతోనే..

స్కూల్లో ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ పాఠాలు ఒకే విధంగా చెప్పినా కొందరే ప్రతిభ కనబరుస్తారు. మరికొందరు మధ్యస్తంగా చదువుతారు. అయితే పాఠాలు చదివే ముందు విద్యార్థులు కచ్చితమైన ప్రణాళిక వేసుకోవాలని చెబుతున్నారు విద్యారంగ నిపుణులు. మంచి ప్రణాళిక 50 శాతం విజయానికి దోహదం చేస్తుందని చెబుతున్నారు. చదువులో తాము ఎక్కడ ఉంది? ఇంకా ఎంత మేర చదవాలి అనేది ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అంటున్నారు. కొందరు సాయంత్రం కాగానే నిద్రపోతారు. మరికొందరు రాత్రంతా చదువుతారు. మధ్యాహ్నం కొందరికి అనుకూలమైన సమయం. తెల్లవారుజామున చదివితేనే చాలా మంది ఎక్కువ విషయాలు గుర్తుంచుకోగలుగుతారు. ఈ క్రమంలో వారు ఏ సమయంలో ఎక్కువగా చదువుతున్నారు అనేది గ్రహించాలి. ఆ సమయంలో ఏకాగ్రతతో ఎక్కువ సేపు చదవాలి అంటున్నారు నిపుణులు.

వాయిదాలు వేయొద్దు

పరీక్షలకు ఇంకా సమయం ఉందని చాలా మంది చదవడాన్ని వాయిదా వేస్తారు. రేపటి నుంచి మొదలు పెడదాంలే అనుకుంటారు. పరీక్షలప్పుడు రాత్రి పొద్దు పోయేవరకూ చదువుతూ అలసి పోతుంటారు. దీంతో మనస్సు, శరీరం సహకరించక పరీక్షల్లో సరిగ్గా రాయలేని పరిస్థితి ఎదురవుతుంది. ముందునుంచే కచ్చితమైన ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలి. చదవాల్సిన సబ్జెక్టులు ఎన్ని.. ఒక్కో అధ్యాయాన్ని ఎన్ని రోజుల్లో పూర్తి చేయగలమని, ఎంత సమయం కేటాయించాలనే విషయాన్ని టైం టేబుల్ వేసుకుని చదువుకోవాలి. ఏ విషయాలు మనకు కష్టంగా అనిపిస్తాయో ప్రణాళికలో వాటికి కాస్త ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. సులభంగా అర్థమయ్యేది. బాగా మార్కులు సంపాదించడానికి వీలున్న విషయాల్లో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. చాలా మంది విద్యార్థులు నిద్ర లేచినప్పుడు బాగా విశ్రాంతిగా ఉన్నప్పుడు మనస్సుకు చాలా అహ్లాదకరంగా ఉంటుంది. ఆ సమయంలో కష్టమైన సబ్జెక్టులను చదువుతూ అందులో ఉన్న విషయాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. ఆ తరువాత మిగతా వాటిపై దృష్టి సారించాలి. ప్రతి విద్యార్థికి కొన్ని ఇష్టమైన సబ్జెక్టులు చదివేందుకు ఎంత సమయమైనా వెచ్చిస్తారు. కానీ దీనివల్ల మిగతా సబ్జెక్టులకు సమయం ఉండదు. ఇష్టమైన సబ్జెక్టులను రెండో ప్రాధాన్యం ఇవ్వాలి. ఉపవాచకాలు, కథలకు రెండో ప్రాధాన్యం ఇవ్వాలి.

**మార్చుకుంటే మెరుగు**

ప్రతీ విద్యార్థి పని తీరు భిన్నంగా ఉంటుంది. అందుకే అరగంట ఒక సబ్జెక్టు, మరో అరగంట మరో విషయాన్ని మార్పు చేసి చదవాలి. అలా చేసిన మార్పుల మూలంగా మెదడు మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది. వాస్తవానికి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులంటే పెద్ద ఇష్టం ఉండదు. కొన్నింట్లో బాగా ప్రతిభ కనబరుస్తారు. ఇలాంటి సబ్జెక్టులో చదవాలంటే వారికి ఎక్కడ లేని హుషారు వస్తుంది. ఈ క్రమంలో కష్టతరమైన, సులభతరమైన సబ్జెక్టులు చదవడం వల్ల మెదడులో మార్పు చోటుచేసుకుంటుంది. మెదడు మరింత సమర్థవంతంగా పని చేస్తుందని అనేక పరిశోధనలు తేల్చిచెప్పాయి.


స్వాధీనం చేసుకున్న మందులను చూపిస్తున్న అధికారులు

## రెండుచోట్ల అధికారుల దాడి

- అక్రమంగా విక్రయిస్తున్న మందులు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఔషధ నియంత్రణ అధికారులు నగరంలో రెండు చోట్ల దాడిచేసి పెద్దమొత్తంలో నిల్వచేసిన మందులను స్వాధీనం చేసుకున్నారు. నాగోల్‌లో అక్రమంగా గోడౌన్ నిర్వహిస్తూ మందులు విక్రయిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారంతో అధికారులు శనివారం దాడిచేశారు. యాంటీబయాటిక్స్, పీడియాట్రిక్ సిరప్‌లు, యాంటీ-అల్సర్ మందులు, మల్టీవిటమిన్లు, మల్టీమినరల్ మొదలైన ఎనిమిది రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో శామీర్‌పేట్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి.బాలనాగంజన్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు బి. లక్ష్మీనారాయణ, బి. ప్రవీణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్‌లో..

కుత్బుల్లాపూర్‌లో శ్రీ బ్లూటెన్ ఫార్మసీపై అధికారులు దాడి చేసి ఫుడ్ లైసెన్స్‌తో మల్టీ విటమిన్ క్యాప్సుల్స్ అక్రమంగా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఆహార ఉత్పత్తి, న్యూట్రాస్యూటికల్స్ పేరుతో మలక్‌పేట్‌లో యాక్సెనిక్ హెల్త్‌కేర్ ద్వారా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఉత్పత్తులు నకిలీవని అధికారులు వెల్లడించారు. దాడుల్లో అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. విజయ్‌గోపాల్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు తిరుపతి, కె. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రన్నర్స్ క్లబ్ 10కే, 21కే రన్


రన్‌ను ప్రారంభిస్తున్న తుకారం, ఐజీపీ రమేష్‌రెడ్డి

రాయదుర్గం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రన్నర్స్ క్లబ్ వార్షిక ఈవెంట్-2024 హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ క్యాంపస్‌లో ఆదివారం జరిగింది. 10కే, 21కే రన్ నిర్వహించారు. రన్‌లో రెండువేల మంది పాల్గొన్నారు. హెచ్‌సీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ పి.తుకారం, ఐజీపీ రమేష్‌రెడ్డి, డీసీపీ వినీత్ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మెడల్స్ అందజేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో ఫిట్‌నెస్ కార్యకలాపాల ప్రాధాన్యం తెలియజేయడం ఈ రన్ ఉద్దేశమన్నారు.


రన్‌లో పాల్గొన్న యువత

## 5న ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై శాంతి సదస్సు

బర్కత్‌పుర, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై మార్చి 5న రవీంద్రభారతిలో ఇంటర్నేషనల్ జాతీయ శాంతి సదస్సు నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ హ్యూమన్ రైట్స్(జీహెచ్ఆర్) ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ హెచ్ఆర్.రహమాన్ తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్నేషనల్ జాతీయ శాంతి అవగాహన సదస్సుకు 18 రాష్ట్రాలలోని ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఇప్పటికీ జమ్మూలో 180 పాఠశాలల్లో 3.5 లక్షల మంది విద్యార్థులు, అధ్యాపకులకు ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించామన్నారు. రాజస్థాన్‌లో కూడా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఈ సంవత్సరం హైదరాబాద్‌లో నిర్వహించడానికి కమిటీ వేశామన్నారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ తెలంగాణ అధ్యక్షులుగా నైనంపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా ఫాతిమా నియమితులైనట్లు ఆయన తెలిపారు.



త్రినాథరావును సత్కరిస్తున్న అతిథులు

## అలరించిన సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విన్నవించుకోనా చిన్న కోరికా శీర్షికతో త్యాగరాయ గానసభలో ఆదివారం రాత్రి నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. గాయనీగాయకులు ఎంపిక చేసుకున్న చిత్రగీతాలను శ్రవణానందంగా ఆలపించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు, ఎస్‌బీఐ మాజీ ఏజీఎం చింతలపూడి త్రినాథరావుకు గౌరవ డాక్టరేట్ లభించిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వంశీ సంస్థల వ్యవస్థాపకుడు వంశీ రామరాజు, ప్రముఖులు మల్లెల వసుంధర, లక్ష్మీగోపాల్, లలిత, రామకృష్ణ, సుజారమణ, రామలక్ష్మి, భారతి, శశిరేఖ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూబీఏఎఫ్ సీనియర్ అసోసియేట్‌గా నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్


బేలబర్స్ అల్టుంటాస్‌తో నవాబ్‌మీర్‌నాసిర్ అలీఖాన్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరం (డబ్ల్యూబీఏఎఫ్) ఎంటర్‌ప్రెన్యూర్స్ గ్రూప్ డిప్లమసీ యాక్షన్ సీనియర్ అసోసియేట్‌గా హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సులేట్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్‌కు అవకాశం దక్కింది. డబ్ల్యూబీఏఎఫ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బేలబర్స్ అల్టుంటాస్ సంబంధిత పత్రాలను మీర్ నాసిర్ అలీఖాన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్ మాట్లాడుతూ.. ప్రతిష్ఠాత్మక సంస్థలోకి సభ్యుడిగా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్లోబల్ బిజినెస్‌లో సానుకూల పరిస్థితులను గమనించడం, మార్పులను తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. జీ20 గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ ఫర్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్(జీపీఎఫ్ఐ)కు అనుబంధ సంస్థ అయిన డబ్ల్యూబీఏఎఫ్‌లో పలు దేశాల అధ్యక్షులు, ప్రతినిధులు సభ్యులుగా కొనసాగుతున్నారు.

## రసరమ్యంగా 'రామామృతం' నాట్యం


నాట్యం చేస్తున్న కళాకారులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): త్యాగరాజస్వామి కీర్తనలకు రామభక్తి హృదయాన్ని చాటుతూ కళాకారులు ప్రదర్శించిన రామామృతం నాట్య ప్రదర్శన రసరమ్యంగా సాగింది. పరంపర ఫౌండేషన్, అభినేత్రి ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన వేదికపై 'రామామృతం ది నెక్టార్ ఆఫ్ త్యాగరాజ' శీర్షికన ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రదర్శించారు. ప్రముఖ నాట్య గురువు ప్రమోద్ రెడ్డి తన శిష్య బృందంతో కలిసి రామామృతం నాట్యాన్ని ప్రదర్శించారు. గణపతి కీర్తన, రామ కోదండరామ, నారాయణ హరి వంటి ఉత్సవ సంప్రదాయ కీర్తనలకు నర్తించి భళా అనిపించారు. ఇందులో భాగంగా రారా మా ఇంటికి అంటూ సాగిన కీర్తనకు పల్లకీలో రాముని ఊరేగింపు చేస్తూ నర్తించారు. కొలువై ఉన్నాడే కోదండ రాముడు అంటూ రామ పరివారాన్ని చూపిస్తూ సాగిన ప్రదర్శన రంజింపజేసింది. సుమారు 36 మంది నర్తకులు ప్రదర్శించిన ఈ నాట్యం ప్రేక్షకుల్ని సమ్మోహనపరిచింది. వైవిధ్యంగా సాగిన ఈ నృత్య ప్రదర్శన ఆహూతుల్ని మైమరిపించింది. ఈ కార్యక్రమంలో శశిరెడ్డి, ప్రతిభా మురళీధర్ రావు, అనుపమ కైలాష్, కళాకృష్ణ తదితరులు పాల్గొని నాట్య గురువు ప్రమోద్ రెడ్డితో పాటు నర్తకులను ఘనంగా సత్కరించి అభినందించారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి


తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరిస్తున్న నేతలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని, పాత పెన్షన్ అమలు చేయాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. నాంపల్లి తెలుగు యూనివర్సిటీలో ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కాన్ఫెడరేషన్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ అసోసియేషన్ 2024 డైరీ ఆవిష్కరించి, నూతనంగా ఎనుకున్న కార్యవర్గాన్ని ప్రకటించారు. అసోసియేషన్ అధ్యక్షురాలు డా. జి. నిర్మల మాట్లాడుతూ.. ఐఆర్ 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సెక్రటరీ జనరల్ యాకుబ్ పాషా మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల విషయమై ప్రభుత్వ నిర్ణయం ప్రకటించాలన్నారు. అసోసియేషన్ చైర్మన్ సంపత్‌కుమార్ స్వామి, వైస్‌చైర్మన్ గడ్డం బాలస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంకే రాజు, హెచ్‌అండ్‌టీ ఫోరం అధ్యక్షుడు తత్వానంద చారి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష ఎప్పటికీ సజీవమే: సిధారెడ్డి


కవులను సత్కరిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాష ఎన్ని వేల సంవత్సరాలైన సజీవంగా నిలుస్తుందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. మహతి సాహితీ కవి సంగమం ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో కవి సమ్మేళనం నిర్వహించారు. డా.అడిగొప్పుల సదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డా.నందిని సిధారెడ్డి హాజరై మాట్లాడారు. కవులందరిని ఒకచోట చేర్చడం అభినందనీయమని అన్నారు. సమాజహితం కోరే సాహిత్యం రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు ఏనుగు నరసింహారెడ్డి, మామిడి హరికృష్ణ, నాళేశ్వరం శంకరం, సాధనాల వేంకటస్వామినాయుడు, మేక రవీంద్ర, పొర్ల వేణుగోపాలరావు, దాసరి చంద్రమౌళి, గీతాశైలజ, ఎస్వీ మహాలక్ష్మి, మోహనరావు, యనమండ్ర వరలక్ష్మి, కుందారపు గురుమూర్తి, కామేశ్వరరావు, కురవి వేంకటకృష్ణశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కులగణన నిష్పక్షపాతంగా చేపట్టాలి


అభివాదం చేస్తున్న ఎస్సీ ఉపకులాల పోరాట సమితి,వివిధ సంఘాల నేతలు

పంజాగుట్ట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎస్సీ కులగణన నిష్పక్షపాతంగా చేపట్టి, ఉపకులాల వాటా ఎంతో తేల్చాలని, ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, ఎస్సీ ఉపకులాలకు దామాషా ప్రకారం 7 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని వక్తలు డిమాండ్ చేశారు. ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు భైరి వెంకటేశం మోచి అధ్యక్షతన ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎస్సీ 57 ఉపకులాల సమస్యలు, డిమాండ్ల పరిష్కారం కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కులగణన ద్వారానే ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం లభిస్తుందని వక్తలు తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాలను మాల, మాదిగ కులాలకు కులాలందరికీ తహసీల్దార్ ద్వారానే ఇవ్వాలన్నారు. గతంలో అధికారులు వేలాది మంది ఉపకులాల వారికి మాల, మాదిగ పేరుతో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారని, వారందరికీ జీవో నెంబర్ 58/1997 ద్వారా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీని ఏర్పాటు చేసి వారి సొంత కుల ధ్రువపత్రాలు ఇవ్వాలన్నారు. ఆ తర్వాతనే ఎస్సీ కులగణన చేపట్టాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్న పంజాబ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జస్టిస్ రామచంద్రరాజు కమిషన్, జస్టిస్ ఉషామెహ్రా కమిషన్‌లు మాల, మాదిగ కులాలు తమ జనాభా నిష్పత్తి కంటే అధికశాతం లబ్ధి పొందారని, మిగతా 57 ఉపకులాలు అన్యాయానికి గురయ్యాయని వీరి అభివృద్ధి కోసమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని నివేదించిన విషయం వాస్తవం కాదా అన్నారు. ఉమ్మడి ఎస్సీ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా ఉన్న వ్యక్తి నిధులన్నీ మాదిగలకు దోచిపెట్టాడని, ఇప్పుడు మాదిగలకు పన్నెండు శాతం రిజర్వేషన్లు కావాలంటున్నారన్నారు. అంబేడ్కర్ ఆశయాల కోసమే పోరాడుతున్నామని చెబుతూ ఉపకులాల హక్కులను అనగదొక్కుతున్నారని ఆరోపించారు. 57 ఉపకులాల వారందరినీ ఏ- జాబితాలో చేర్చి దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. మాదిగలు గర్జన పేరుతో ఉపకులాలపై దండయాత్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఎస్సీ కార్పొరేషన్‌ను మూడుగా విభజించి ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చినా, బడ్జెట్‌లో దాని ఊసేలేకపోవడం బాధాకరమన్నారు. ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తీగల అశోక్‌కుమార్, ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు టీఎన్ స్వామి, చంద్రగిరి సత్యనారాయణ, కర్నె రామారావు, ఎం.నాగయ్య, రాములు, రాజారామ్, రవీందర్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## పార్కు చేసిన రెండు కార్లు దగ్ధం

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): పార్కు చేసిన రెండు కార్లు దగ్ధం అయ్యాయి. ఈ ఘటన ఛత్రినాక పోలీస్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికంగా ఉంటున్న రఘు యాదవ్ తన రెండు స్విఫ్ట డిజైర్ కార్లను గౌలిపుర శివపార్వతి ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో పార్కు చేశాడు. ఆదివారం కార్లలో మంటలు చెలరేగి కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. ఛత్రినాక పోలీసులు కేసు నమోదు చేసుకుని వేడికి కార్లలో మంటలు చెలరేగాయా..? లేదా ఎవరైన నిప్పు పెట్టారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో, స్కూల్ బస్సు ఢీకొని నలుగురికి గాయాలు

పహాడిషరీఫ్: ఆటోను స్కూలు బస్సు ఢీకొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి పహాడిషరీఫ్ ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్, ప్రవీణ్‌కుమారు, పాండు, శివకుమార్ ఆటోలో రాంగ్ రూట్‌లో మామిడిపల్లికి వెళ్తున్నారు. జీఎంఆర్ చిన్మయ స్కూల్ చెందిన బస్సును ఢీకొనడంతో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయాలపాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న వెంకన్న

● 22న సాయంత్రం అంకురార్పణ, 27తో ముగింపు

**బోయినపల్లి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 22 నుంచి 28వ తేదీ వరకు 22వ వార్షికోత్సవాలు అట్టహాసంగా జరగనున్నాయి. ఫిబ్రవరి 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని అలంకరిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో షామియానాలు వేయిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. పురవీధులలో స్వాగత తోరణాలతో పాటు రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని ఆకర్షిస్తున్నారు. ఈ దేవాలయంలో ప్రతి సంవత్సరం ఆరు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి. 22 సంవత్సరాల క్రితం రామానుజ చిన్నజీయర్ స్వామి ప్రారంభించిన ఈ ఆలయానికి ఆలయ చైర్మన్‌గా జంపన ప్రతాప్ వ్యవహరిస్తున్నారు. ధ్వజారోహణంతో ప్రారంభమై 6 రోజులపాటు ఆరు ప్రత్యేక అలంకరణలతో స్వామివారిని అలంకరిస్తారు.



బ్రహ్మోత్సవాలకి ముస్తాబు అవుతున్న బోయినపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయం



బోయినపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయం

- 22న అంకురార్పణ
- 23న యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, పూర్ణాహుతి, ధ్వజారోహణ, సూర్యప్రభ వాహనసేవ, సాయంత్రం భేరిపూజ, నిత్య పూర్ణాహుతి, బలిహరణ,శ్రీవారి శేష వాహన సేవ
- 24న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం
- 25న హనుమద్వాహన సేవ
- 26న బోయినపల్లి పురవీధులలో వెంకటేశ్వరస్వామి రథయాత్ర
- 27న ఉదయం మహా పూర్ణాహుతి చక్రతీర్థం, వసంతోత్సవం, సాయంత్రం పుష్పయాగం, ద్వాదశ ఆరాధన, ఏకాంతసేవ, పండిత సన్మానం, మహదాశీర్వచనం, తీర్థప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.



వేంకటేశ్వరస్వామి ఆలయం మూలవిరాట్

### అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం



బ్రహ్మోత్సవాలను తిలకించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేస్తాం.

- నారాయణ, ఆలయ ప్రెసిడెంట్

### ఆలయ అభివృద్ధికి సహకరించాలి



ప్రతి ఏడాది బోయినపల్లిలో కనీవినీ ఎరుగని రీతిలో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. భక్తులు విరాళాలు అందజేయాలంటే ఆలయ కార్యాలయంలో సంప్రదించి విరాళాలు అందజేసి రసీదు పొందాలి, హిందు ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలి. - లక్ష్మణ్, ఆలయ సెక్రటరీ

### హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలి



ప్రతి మనిషిలో దైవత్వాన్ని చూసిననాడే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుంది. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని కాపాడాలి. హిందువుల ఐక్యతను చాటడానికి 26న బోయినపల్లిలో నిర్వహిస్తున్న వేంకటేశ్వరస్వామి రథయాత్రలో పాల్గొని మన ఐక్యతను చాటుకోవాలి. రాబోయే తరాలకు ధర్మంపై అవగాహన కల్పించాలి. - జగన్నాథం, ఆలయ మెంబర్



తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన నేతలు

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

● తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని, పాత పెన్షన్ అమలు చేయాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. నాంపల్లి తెలుగు యూనివర్సిటీలో ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కాన్ఫెడరేషన్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ అసోసియేషన్ 2024 డైరీ ఆవిష్కరించి, నూతనంగా ఎనుకున్న కార్యవర్గాన్ని ప్రకటించారు. అసోసియేషన్ అధ్యక్షురాలు డా. జి. నిర్మల మాట్లాడుతూ.. ఐఆర్ 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సెక్రటరీ జనరల్ యాకుబ్ పాషా మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల విషయమై ప్రభుత్వ నిర్ణయం ప్రకటించాలన్నారు. అసోసియేషన్ చైర్మన్ సంపత్‌కుమార్ స్వామి, వైస్‌చైర్మన్ గడ్డం బాలస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంకే రాజు, హెచ్‌అండ్‌టీ ఫోరం అధ్యక్షుడు తత్వానంద చారి పాల్గొన్నారు.



జెండా ఊపి రన్‌ను ప్రారంభిస్తున్న హెచ్‌సీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ తుకారం, ఐజీపీ రమేష్‌రెడ్డి, డీసీపీ వినీత్

## హైదరాబాద్ రన్నర్స్ క్లబ్ 10కే, 21కే రన్



రన్‌లో పాల్గొన్న యువత

**రాయదుర్గం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్ రన్నర్స్ క్లబ్ వార్షిక ఈవెంట్-2024 హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివారం జరిగింది. 10కే, 21కే రన్ నిర్వహించారు. రన్‌లో రెండువేల మంది పాల్గొన్నారు. హెచ్‌సీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ పి.తుకారం, ఐజీపీ రమేష్‌రెడ్డి, డీసీపీ వినీత్ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మెడల్స్ అందజేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో ఫిట్‌నెస్ కార్యకలాపాల ప్రాధాన్యత తెలియజేయడం ఈ రన్ ఉద్దేశమన్నారు.



డబ్ల్యూబీఏఎఫ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బేలబర్స్ అల్తుంటాస్‌తో డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్

## డబ్ల్యూబీఏఎఫ్ సీనియర్ అసోసియేట్‌గా నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరం (డబ్ల్యూబీఏఎఫ్) ఎంటర్‌ప్రెన్యూర్స్ గ్రూప్ డిప్లమసీ యాక్షన్ సీనియర్ అసోసియేట్‌గా హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సులేట్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్‌కు అవకాశం దక్కింది. డబ్ల్యూబీఏఎఫ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బేలబర్స్ అల్తుంటాస్ సంబంధిత పత్రాలను మీర్ నాసిర్ అలీఖాన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్ మాట్లాడుతూ.. ప్రతిష్ఠాత్మక సంస్థలోకి సభ్యుడిగా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్లోబల్ బిజినెస్‌లో సానుకూల పరిస్థితులను గమనించడం, మార్పులను తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. జీ20 గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ ఫర్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్(జీపీఎఫ్ఐ)కు అనుబంధ సంస్థ అయిన డబ్ల్యూబీఏఎఫ్‌లో పలు దేశాల అధ్యక్షులు, ప్రతినిధులు సభ్యులుగా కొనసాగుతున్నారు.



గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో కార్పొరేటర్ హేమలత, పవన్‌కుమార్‌గౌడ్ తదితరులు

## బోయగూడలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు

**పద్మారావునగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని బోయగూడ కళారంగ్ బస్తీ సమీపంలోని గౌస్ ఎ పాక్ చిల్లా వద్ద ఆదివారం 31వ గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ కుర్మ హేమలత, గుర్రం పవన్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు మహమ్మద్ అస్లమ్, ఉమరుద్దీన్, ముర్తుజా జావేద్, విజయ, నర్సింగరావు, కళావతి, గౌసియాబేగం పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు నేతాజీ స్కూల్ విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ నిరంజన్‌రెడ్డి

**బౌద్ధనగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** ఢిల్లీలో జాతీయస్థాయిలో జరుగనున్న రెజ్లింగ్ పోటీలకు వారాసిగూడ నేతాజీ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు ఈనెల 26వ తేదీన ఢిల్లీలో జరుగనున్న పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారాసిగూడ పాఠశాలలో జాతీయస్థాయిలో ఎంపికైన విద్యార్థులు ప్రణీత్, మనోహర్, చందు, లక్ష్మణ్, వెంకటేశ్‌లను స్కూల్ కరస్పాండెంట్ కోట్ల నిరంజన్‌రెడ్డి సత్కరించి అభినందించారు.

# ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం



ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యురాలు భాగ్యశ్రీ

**తిరుమలగిరి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని లాల్‌బజార్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాజీ బోర్డు సభ్యురాలు భాగ్యశ్రీతో కలిసి పావురాలు, బెలూన్‌లను ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని కంటోన్మెంట్, మల్కాజిగిరి, బొల్లారం పరిసర ప్రాంతాల్లో ఒలంపిక్ లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారన్నారు. దీంతో పాటు జంట నగరాల్లో అనేక అంతర్జాతీయ పోటీల్లో మెడల్ సాధించిన వారు ఉన్నారని, హైదరాబాద్‌లో స్పోర్ట్స్‌కు విశిష్ఠ పేరు ప్రఖ్యాతలు వస్తున్నాయని అన్నారు. ఇలాంటి క్రీడాకారులకు తన వంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తానని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ ఆర్చ్ బిషప్ డాక్టర్ పూల ఆంటోని గౌరవార్థం ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఖదిర్వన్, సీనియర్ నాయకులు వి.జీవకన్, హోళీ ఫ్యామిలీ చర్చ్ పరిస్ట్ మర్రెడ్డి, నిర్వాహకులు రేమండ్, మైఖేల్, లూయిస్ అరుణ్‌రాజ్ తనయుడు అశ్విన్‌నాయుడు, బచ్చన్ పాల్గొన్నారు.

# బీజేపీ బస్తీ చలో అభియాన్



బస్తీ చలో అభియాన్‌లో శ్రీ గణేష్, కొంతం దీపిక

**రెజిమెంటల్‌బజార్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసేలా బీజేపీ రూపొందించిన బస్తీకి పోదాం పదండి కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ నాయకులు శ్రీగణేష్, కార్పొరేటర్ కొంతం దీపిక పర్యటించారు. ఆదివారం మోండా డివిజన్ శివాజీనగర్‌లోని 199 బూత్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మాట్లాడారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇతర పార్టీలకు చెందిన వారిని సైతం బీజేపీ వైపు మళ్లించడంపై దృష్టి సారించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో బీజేపీ పాలనలో జరిగిన అభివృద్ధి వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. రామ మందిరం, ఆర్టికల్ 370, చంద్రయాన్-2, ఆదిత్య ఎల్ 1, మంగళయాన్, మహిళలకు 33శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ, స్వచ్ఛభారత్, జన్‌ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, విశ్వకర్మ, గరీబ్ కళ్యాణ్‌యోజన, జీ-20 సమావేశాలు, రాష్ట్ర స్థాయిలో వందేభారత్ రైళ్లు, సమ్మక్కసారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డు, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు, ముద్రలోన్లతో స్వయం సాధికారత తదితర విజయాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు హరికృష్ణ, వీరవర్ధన్, రామకృష్ణ, మన్‌మోహన్ ఠాకూర్, శ్రావన్, అరుణ్, పృథ్వి పాల్గొన్నారు.



బోయినపల్లి బాపూజీనగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద నిలిపిన వాహనాలు



ప్రభుత్వ పాఠశాల వద్ద మందుబాబులు వదిలిన మద్యం బాటిళ్లు

# మందుబాబులకు పార్కింగ్ అడ్డాగా ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం

**బోయినపల్లి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** బోయినపల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలతో పాటు పక్కనే గిరిజన వసతి గృహం ఉంది. ఈ పాఠశాల బాపూజీనగర్ బస్తీలో మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉంది. పాఠశాల ప్రహరీ తాగుబోతుల వెహికల్ పార్కింగ్‌కు అడ్డాగా మారింది. తాగుబోతులు మద్యం సేవిస్తూ మద్యం బాటిళ్లను అక్కడే పడేస్తున్నారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు వాటిని రోజు తీయడానికి ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీసులు ఈ ప్రాంతంలో వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుని మందుబాబుల ఆట కట్టించాలని విద్యార్థుల తల్లితండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రసరమ్యంగా 'రామామృతం' నాట్యం



నాట్యం చేస్తున్న కళాకారులు

**రవీంద్రభారతి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** త్యాగరాజస్వామి కీర్తనలకు రామభక్తి హృదయాన్ని చాటుతూ కళాకారులు ప్రదర్శించిన రామామృతం నాట్య ప్రదర్శన రసరమ్యంగా సాగింది. పరంపర ఫౌండేషన్, అభినేత్రి ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన వేదికపై 'రామామృతం ది నెక్టార్ ఆఫ్ త్యాగరాజ' శీర్షికన ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రదర్శించారు. ప్రముఖ నాట్య గురువు ప్రమోద్ రెడ్డి తన శిష్య బృందంతో కలిసి రామామృతం నాట్యాన్ని ప్రదర్శించారు. గణపతి కీర్తన, రామ కోదండరామ, నారాయణ హరి వంటి ఉత్సవ సంప్రదాయ కీర్తనలకు నర్తించి భళా అనిపించారు. ఇందులో భాగంగా రారా మా ఇంటికి అంటూ సాగిన కీర్తనకు పల్లకీలో రాముని ఊరేగింపు చేస్తూ నర్తించారు. కొలువై ఉన్నాడే కోదండ రాముడు అంటూ రామ పరివారాన్ని చూపిస్తూ సాగిన ప్రదర్శన రంజింపజేసింది. సుమారు 36 మంది నర్తకులు ప్రదర్శించిన ఈ నాట్యం ప్రేక్షకుల్ని సమ్మోహనపరిచింది. వైవిధ్యంగా సాగిన ఈ నృత్య ప్రదర్శన ఆహుతుల్ని మైమరిపించింది. ఈ కార్యక్రమంలో శశిరెడ్డి, ప్రతిభా మురళీధర్‌రావు, అనుపమ కైలాష్, కళాకృష్ణ తదితరులు పాల్గొని నాట్య గురువు ప్రమోద్ రెడ్డితో పాటు నర్తకులను ఘనంగా సత్కరించి అభినందించారు.

## తెలుగు భాష ఎప్పటికీ సజీవమే: సిధారెడ్డి

**రవీంద్రభారతి :** తెలుగు భాష ఎన్ని వేల సంవత్సరాలైన సజీవంగానే నిలుస్తుందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. మహతి సాహితీ కవి సంగమం ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో కవి సమ్మేళనం నిర్వహించారు. డా.అడిగొప్పుల సదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డా.నందిని సిధారెడ్డి హాజరై మాట్లాడారు. కవులందరిని ఒకచోట చేర్చడం అభినందనీయమని అన్నా రు. సమాజహితం కోరే సాహిత్యం రావాలని ఆకాంక్షించారు. ప్రముఖ సాహితీవేత్తలు ఏనుగు నరసింహారెడ్డి, మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.





మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు మొక్కులు చెల్లించడానికి సికింద్రాబాద్ మార్కెట్‌లో బంగారం (బెల్లం) తూకం వేస్తున్న భక్తులు

## డెలివరీ బాయ్ అదృశ్యం



**బాలానగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** ఓ ప్రైవేట్ ఏజెన్సీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. బాలానగర్ రాజూ కాలనీ కి చెందిన శబ్బం, కానీ దంపతుల కుమారుడు సహీద్‌ఖాన్(20). ఈ నెల 12న సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రైనా ఇంటికి రాలేదు. మరుసటి రోజు తల్లి ఫోన్ చేయగా ఎత్తి తర్వాత ఫోన్ చేస్తానని పెట్టేశాడు. అప్పటి నుంచి అతడి సెల్ స్విచ్చాఫ్ ఉంది. ఎక్కడ వెతికినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో తల్లి బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉంది. సహీద్‌ఖాన్‌ను ఎవరైనా గుర్తిస్తే ఫోన్ నం.9490617114కు సమాచారం ఇవ్వాలని సీఐ నవీన్‌కుమార్ సూచించారు.

## రెండుచోట్ల అధికారుల దాడి

● అక్రమంగా విక్రయిస్తున్న మందుల స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మందులను చూపిస్తున్న అధికారులు

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** ఔషధ నియంత్రణ అధికారులు నగరంలో రెండు చోట్ల దాడిచేసి పెద్దమొత్తంలో నిల్వచేసిన మందులను స్వాధీనం చేసుకున్నారు. నాగోల్‌లో అక్రమంగా గోడౌన్ నిర్వహిస్తూ మందులు విక్రయిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారంతో అధికారులు శనివారం దాడిచేశారు. యాంటీబయాటిక్స్ పీడియాట్రిక్ సిరప్‌లు, యాంటీ-అల్సర్ మందులు, మల్టీవిటమిన్లు, మల్టీమినరల్ మొదలైన ఎనిమిది రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో శామీర్‌పేట్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి.బాలనాగంజన్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు బి. లక్ష్మీనారాయణ, బి. ప్రవీణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

### కుత్బుల్లాపూర్‌లో..

కుత్బుల్లాపూర్‌లో శ్రీ బ్లూటిన్ ఫార్మసీపై అధికారులు దాడి చేసి ఫుడ్ లైసెన్స్‌తో మల్టీ విటెన్సీ క్యాప్సుల్స్ అక్రమంగా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఆహార ఉత్పత్తి, న్యూట్రాస్యూటికల్స్ పేరుతో మలక్‌పేట్‌లో యాక్సెనిక్ హెల్త్‌కేర్ ద్వారా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఉత్పత్తులు నకిలీవని అధికారులు వెల్లడించారు. దాడుల్లో అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. విజయ్‌గోపాల్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు తిరుపతి, కె. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి పేరుతో లైంగికదాడి.. కేసు నమోదు

**అమీర్‌పేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** ప్రేమిస్తున్నానంటూ వెంటపడి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికదాడికి పాల్పడ్డ యువకుడిపై ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కడపజిల్లా మైదుకూరుకు చెందిన చంద్రగుప్తా (30) ఎస్‌ఆర్‌నగర్‌లో సోదరుడు చాణక్యతో కలిసి ఆయుర్వేద మందుల దుకాణం నిర్వహిస్తున్నాడు. తన గ్రామానికి చెందిన యువతి(28)ని ప్రేమిస్తున్నానంటూ వెంటపడ్డాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, యువతిని, ఆమె తల్లిని నగరానికి రప్పించాడు. జగద్గిరిగుట్టలోని ఓ గది అద్దెకు తీసుకొని వారిని అక్కడ ఉంచాడు. తర్వాత మకాం అమీర్‌పేటకు మార్చాడు. గతేడాది డిసెంబర్ 8న యువతి తల్లి ఇంట్లోలేని సమయంలో ఇంటికి వచ్చిన చంద్రగుప్తా యువతిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. మరుసటి రోజు ఆస్పత్రికి తీసుకెళ్లి గర్భం రాకుండా ఉండే మాత్రలు బలవంతంగా ఇచ్చాడు. యువతి పెళ్లి చేసుకోమని ఎన్నిసార్లు కోరినా, కొంతకాలం ఆగాలని సూచించి, చివరికి ముఖం చాటేశాడు. ఈ విషయం తెలుసుకున్న చంద్రగుప్తా తల్లిదండ్రులు యువతిని, ఆమె తల్లిని బెదిరించడం మొదలుపెట్టారు. వేధింపులు పెరగడంతో బాధితురాలు శనివారం ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## పార్కు చేసిన రెండు కార్లు దగ్ధం

**చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి):** పార్కు చేసిన రెండు కార్లు దగ్ధం అయ్యాయి. ఈ ఘటన ఛత్రినాక పోలీస్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికంగా ఉంటున్న రఘు యాదవ్ తన రెండు స్విఫ్ట డిజైర్ కార్లను గౌలిపుర శివపార్వతి ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో పార్కు చేశాడు. ఆదివారం కార్లలో మంటలు చెలరేగి కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. ఛత్రినాక పోలీసులు కేసు నమోదు చేసుకుని వేడికి కార్లలో మంటలు చెలరేగాయా..? లేదా ఎవరైన నిప్పు పెట్టారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో, స్కూల్ బస్సు ఢీకొని నలుగురికి గాయాలు

**పహాడిషరీఫ్:** ఆటోను స్కూలు బస్సు ఢీకొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి పహాడిషరీఫ్ ఎస్‌ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్, ప్రవీణ్‌కుమారు, పాండు, శివకుమార్ ఆటోలో రాంగ్ రూట్‌లో మామిడిపల్లికి వెళ్తున్నారు. జీఎంఆర్ చిన్మయ స్కూల్ చెందిన బస్సును ఢీకొనడంతో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయాలపాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

## అసెంబ్లీ ఎదుట ఐరన్ మ్యాన్‌హోల్స్ గ్రిల్స్ చోరీ

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి):** అడుగడుగునా నిఘా కెమెరాలతో కనురెప్ప వాలినా, ఇట్టే పసిగట్టే అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్కు ప్రాంతం వద్ద మూడు మ్యాన్‌హోళ్ల మూతలు చోరీకి గురయ్యాయి. ఈ సంఘటన పోలీసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆదివారం మధ్యాహ్నం డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌పై ఉండాల్సిన ఇనుముతో చేసిన మూతలు (గ్రిల్స్) లేకపోవడంతో గన్‌పార్కు సెక్యూరిటీ సిబ్బంది సైఫాబాద్ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం గన్‌పార్కు వద్ద సెక్యూరిటీగా పని చేస్తున్న సిబ్బంది అక్కడ ఉన్న మూడు మ్యాన్‌హోళ్లపై ఉండాల్సిన మూతలు లేకపోవడాన్ని గమనించి వెంటనే వారి సూపర్‌వైజర్‌కు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పరిశీలించి అవి చోరీకి గురైనట్లు నిర్ధారణకు వచ్చారు. సీసీ కెమెరాల సాయంతో చోరీ చేసిన వారి కోసం గాలిస్తున్నారు. కాగా జలమండలి అధికారులకు సైతం సమాచారం అందించామని తెలిపారు. కాగా మ్యాన్‌హోల్స్ మూతలు ఒక్కొక్కటి దాదాపు 30 కేజీల బరువు ఉంటుందని, దాని ఖరీదు 13 వేల రూపాయల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్కు రోడ్డుపై ఉన్న మ్యాన్‌హోల్స్ మూతలు దొంగిలించడంతో పోలీసులు సవాల్‌గా తీసుకున్నారు.